జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 9-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 94 పేజీలు: 8 వెల : రూ.7

* ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎస్పీ చొరవ
* ఎటు నుంచి ఎలా వెళ్లాలన్న దానిపై పోలీసుల సూచనలు
* ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు * సోమవారం నుంచే అమలు

# నగరంలో.. ట్రాఫిక్.. మళ్లింపు



**కొత్త ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి శ్రీకాకుళం నగరంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం నగరంలో పర్యటించి ట్రాఫిక్ సమస్యలపై ఆరా తీశారు. గురువారం ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు గాను జిల్లా పోలీసు అధికారులతో చర్చించి అప్పటికప్పుడు నిర్ణయం తీసుకున్నారు. సోమవారం నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ఆదేశాలు జారీ చేశారు.**

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 8 (వార్త):** శ్రీకాకుళం నగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి చర్యలు చేపట్టారు. జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ చర్చించి నగరంలో ట్రాఫిక్ జాం కాకుండా ఏం చేయాలన్న దానిపై జిల్లా పోలీసు అధికారులతో చర్చించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందికి కలుగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టారు. నగరంలో రద్దీని దృష్టిలో పెట్టుకుని మార్గదర్శకాలను రూపొందించారు. సోమవారం నుంచే ట్రాఫిక్ రూల్స్ అమలయ్యేలా జిల్లా పోలీసు బాస్ ఆదేశాలు జారీ చేశారు. ఎవరెవరు ఎటు నుంచి ఎటు వెళ్లాలన్న దానిపై సూచనలు చేశారు. ఆమదాలవలస నుంచి ఆదివారంపేట మీదుగా నగరంలోకి వచ్చే ఆటోలు బలగ, రిమ్స్ హాస్పిటల్ జంక్షన్ వద్ద కుడివైపునకు టర్న్ తీసుకోని రిమ్స్ హాస్పిటల్ - శాంతినగర్ కాలనీ - ఆర్ట్స్ కాలేజీ మీదుగా అంబేద్కర్ జంక్షన్ వద్దకు చేరుకునేలా ఆదేశాలిచ్చారు. ఆటోలను ఆర్టీసీ కాంప్లెక్స్ వైపునకు వెళ్లకుండా చూడడం వల్ల జడ్జి బంగ్లా, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట ట్రాఫిక్‌ను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఇక శ్రీకాకుళం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు బలగ, ఆదివారంపేట మీదుగా కొత్తరోడ్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి విశాఖపట్నం వైపునకు వెళ్లేలా చేయడం వల్ల సాయంత్రం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్‌కు నియంత్రించేలా చర్యలు చేపట్టారు. సింహద్వారం, కిమ్స్ హాస్పిటల్ మీదుగా పట్టణంలోకి వచ్చు వాహనాలు లో ఆర్ట్స్ కాలేజీ వైపునకు వెళ్లదలిచిన వారు సింధూర హాస్పిటల్ జంక్షన్ వద్ద ఎడమ వైపునకు టర్న్ తీసుకోని సింధూర హాస్పిటల్, ఏ1 హోటల్ జంక్షన్ మీదుగా ఆర్ట్స్ కాలేజీ రోడ్డుకు చేరుకోవాలని పోలీసులు సూచించారు. ఏ1 హోటల్ జంక్షన్ మీదుగా సింధూర హాస్పిటల్ జంక్షన్ వైపునకు ఎట్టి వాహనాలు అనుమతించబడవన్నారు. ఏ1 హోటల్ జంక్షన్ మీదుగా కొత్త బ్రిడ్జి వైపునకు గల సింధూర హాస్పిటల్ రోడ్ ను వన్‌వే రోడ్‌గా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపు సోమవారం నుంచి అమలులోకి వస్తుందన్నారు. నగరప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ ఆంక్షలను ఎవరైనా పాటించకపోతే మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ ఒక ప్రకటనలో తెలిపారు.



## పోలీస్ క్యాంటీన్ పరిశీలన

పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా శ్రీకాకుళం పట్టణంలో ఆర్ట్స్ కళాశాల రోడ్డు మార్గంలో నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది విశ్రాంతి భవనం, సబ్సిడరీ పోలీస్ క్యాంటీన్‌ను గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి సందర్శించారు. జిల్లా ఎస్పీ విశ్రాంతి భవనం నిర్వహణ, మౌలిక వసతుల పై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని విధి నిర్వహణలో భాగంగా హెడ్ క్వార్టర్స్‌కు వచ్చే సిబ్బంది అందరూ విశ్రాంతి తీసుకున్నందుకు అనుకూలంగా ఉండేటట్లు చూడాలన్నారు. అలాగే సిపిసి పోలీస్ క్యాంటీన్లో అందుబాటులో ఉండే వస్తు సామగ్రి, కిరాణ సరుకులను పరిశీలించారు. సిబ్బందికి ఉపయోగపడే నాణ్యమైన వస్తువులు సరిపడే సామగ్రిని అందుబాటులో ఉంచాలన్నారు. కాశీబుగ్గ, టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న సిబ్బంది కూడా నెల మొదటి వారంలో సరుకులను అందించాలని ఎస్పీ సూచించారు.

* అత్యధికం ఏకగ్రీవం *కొన్నిచోట్ల రాత్రి వరకూ ఎన్నికలు *ఇబ్బందులు పడిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు
* కోరం లేక పలుచోట్ల వాయిదా * ప్రతిష్టగా తీసుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ

# ఎస్ఎంసీ ఎన్నికలు.. ప్రశాంతం




**శ్రీకాకుళం, ఆగస్టు 8 (వార్త):** జిల్లావ్యాప్తంగా గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలు అరకొర ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మొదటి ఎన్నికలు ఇవే కావడంతో ఆయా పార్టీలు విజయం కోసం ప్రతిష్టగా తీసుకున్నాయి. రాత్రి వరకూ కొన్ని పాఠశాలల్లో ఎన్నికలు పూర్తి కాలేదు. జిల్లాలో 2643 పాఠశాలలు ఉండగా, 2560 పాఠశాలల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 83 పాఠశాలల్లో ఎన్నికలు జరగలేదు. కోరం లేక 51, ఇతరత్రా కారణాల వల్ల 32 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించలేదు. కొన్ని చోట్ల టీడీపీ, వైసీపీలకు చెందిన వారు నువ్వానేనా అన్నట్టుగా తలపడ్డారు. పలు పాఠశాలల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 9-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 94 పేజీలు: 8 వెల: రూ.7







## 12న చీపిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



మందస, ఆగస్టు 8 (వార్త): మందస మండలంలోని గిరిజన పంచాయతీ చీపిలో ఈ నెల 12న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నటు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి టి.రాహుల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతీ సోమవారం సీతంపేటలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈసారి ఆ గ్రామంలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ఆ రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. పలాస డివిజన్‌లోని అన్ని శాఖలకు చెందిన డివిజన్, మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరుకావాలని పీవో ఆదేశించారు. సమస్యలపై వినతులు తెలిపే ప్రజలు కూడా అక్కడికే రావాలని సూచించారు.





నరసన్నపేటలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు కృష్ణమోహన్, మందసలో మాట్లాడుతున్న ఎంపీపీ దానయ్య

# ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి

నరసన్నపేట, ఆగస్టు 8 (వార్త): పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే స్థానిక పాలకవర్గం పైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్ర పరిశీలకులు కృష్ణమోహన్ తెలిపారు. గురువారం నరసన్నపేటలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతున్న సర్పంచ్ శిక్షణ తరగతులలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల్లోని నిధులను సక్రమంగా వినియోగించినట్లయితే ఆయా పంచాయతీలు అభివృద్ధి సాధిస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచులు పాల్గొన్నారు.

**మందస:** గ్రామ పంచాయతీలను ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, డీఎల్పీవో ఇప్పిలి వెంకటరమణ, ఎంపీడీవో అరసాడ రఘుపతిరావు కోరారు. మందసలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ తరగతుల్లో వారు మాట్లాడుతూ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేస్తే.. సమస్యల్లేని పంచాయతీలుగా మారుతాయన్నారు. సంక్షేమమే బాధ్యతగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పరిపాలన చేయాలన్నారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.

అనంతరం శానిటేషన్, వేస్ట్ మేనేజ్‌మెంట్, జీపీడీపీ స్క్రూటినీ, విద్యుత్ దీపాలు, నిర్వహణ బిల్లులను ఎలా నిర్వహించాలో వివరించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి బూరగాన రుష్యేశ్వంరావు, ఎంవోటీలు కుప్పిలి జయప్రకాశ్, హనుమంతు సురేష్, బైపల్లి మోహనరావు, సంబాన ధనలక్ష్మి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**జలుమూరు:** గ్రామ సర్పంచులు పంచాయతీ విధులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ వాన గోపి అన్నారు. జలుమూరులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సర్పంచులు, కార్యదర్శులకు పంచాయతీ విధులు, బాధ్యతలపై మూడు రోజుల శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, చెత్త నుంచి సంపద తయారీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.



జలుమూరులో మాట్లాడుతున్న ఎంపీపీ వాన గోపి

# వంద రోజుల కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ

మందస, ఆగస్టు 8 (వార్త): మందసలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో సీసీలు, వీవోఏలకు 100రోజుల యాక్షన్ ప్లాన్‌పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ..మండల స్థాయిలో రానున్న నాలుగు నెలల్లో ఉమెన్ లెడ్ ఎంటర్ ప్రెన్యూర్ లోన్స్(పీఎం ఈజీపీ, పీఎమ్ఎంఈ, ముద్ర, స్వయం సిద్ధ, నారీశక్తి, విశ్వకర్మ), స్త్రీనిధి ఎల్‌హెచ్ లోన్స్, లైవ్లీహుడ్ లోన్స్, ఉన్నతి, ఎఫ్ఎన్‌హెచ్, జెండర్ గూర్చి, ఐబీ, సీబీ, సీబీఓ వివరించారు. వంద రోజుల్లో క్లస్టర్ స్థాయిలో, గ్రామసంఘం స్థాయిలో చేయాల్సిన టార్గెట్స్, అచీవ్‌మెంట్ గూర్చి సీసీలకు,వీవోఏలకు అవగాహన కల్పించారు. వీవోల సమావేశాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంపై స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు, వీవోఏలు, అకౌంటెంట్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాదరావు

# స్కూల్ బస్సుల తనిఖీ

### జాతీయ వార్త ఎఫెక్ట్

ఇచ్ఛాపురం, ఆగస్టు 8 (వార్త): జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీటీసీ, డీఈవో ఆదేశాలతో ఆయా శాఖల అధికారులు ప్రైవేట్ పాఠశాలల బస్సులను సంయుక్తంగా తనిఖీ చేశారు. గురువారం ఎంవీఐ అనిల్ కుమార్, టౌన్ ఎస్ఐ సత్యనారాయణ, ఎంఈవో అప్పారావు ఈ బస్సులను పరిశీలించారు. ఇటీవలి మండపల్లి తొటూరు సత్యసాయి హైస్కూల్ బస్సు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. దీంతో ఉలిక్కి పడిన అధికారులు సంయుక్త తనిఖీలు చేపట్టారు.



బస్ తనిఖీ చేస్తున్న అధికారులు

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే శిరీషా పరామర్శ



మందస, ఆగస్టు 8 (వార్త): పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా గురువారం మందస మండలంలో పర్యటించారు. పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. హంసరాశి పంచాయతీ చికిడిగాం గ్రామానికి చెందిన దుంకురు కిశోర్‌కుమార్ హఠాత్తుగా మరణించారు. దీంతో శిరీషా చికిడిగాం వెళ్లి, ఆ కుటుంబాన్ని ఓదార్చి, సంతాపం తెలిపారు. పెద్దకేశుపురం, డిమిరియా, జిల్లుండ, మందస, చిన్నకేశుపురం గ్రామాల్లో పలువురు మృతుల కుటుంబాలను కలసి పరామర్శించారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరారు. భావన దుర్యోధన, పీరుకట్ల విఠలరావు, రట్టి లింగరాజు, రాజానమహేశ్, లబ్బ రుద్రయ్య, ముంజేటి చంద్రశేఖర్, దేబా శిశ్పిండా తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో భరత్‌నాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీ నేతలు

## మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి

మందస, ఆగస్టు 8 (వార్త): ఇటీవల విద్యుదాఘాతంతో మరణించిన సాబకోట పంచాయతీ భావనాపురానికి చెందిన సవర కామేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదివాసీ వికాస పరిషత్ నాయకులు పలాస ఆర్డీవో భరత్‌నాయక్‌ను కోరారు. విద్యుదాఘాతానికి గురైన కామేష్‌ను బుడంబోకాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించగా.. సమయానికి వైద్యులు అందుబాటులో లేకపోవడం, సిబ్బంది పట్టించుకోకపోవడంతో మృతి చెందాడని ఆరోపించారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విన్నవించారు. మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మార్చాలని కోరారు. ఈమేరకు వినతిపత్రాన్ని ఆదివాసీ వికా సపరిషత్ నేత సవర జగన్, జేఏసీ జిల్లా అధ్యక్షుడు సవర రాంబాబు ఆర్డీవోకు అందజేశారు.

## నేడు ఛలో సీతంపేట

మందస, ఆగస్టు 8(వార్త): ఛలో సీతంపేట కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్టు గిరిజన ఐక్య వేదిక మందస శాఖ అధ్యక్షుడు సవర నీలకంఠం చెప్పారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మందస నుంచి సీతంపేట వెళ్లడానికి వ్యాన్ మాత్రమే ఐటీడీఏ ఏర్పాటు చేసిందన్నారు. ఈ విషయాన్ని గిరిజనులందరూ గమనించాలన్నారు. ఉదయం ఆరు గంటలకు మందసలోని ఒడియా స్కూల్ వద్ద (గౌడవీధి) నుంచి వ్యాన్ బయలుదేరి గంద్రుగాం జంక్షన్, కిల్లోయికాలనీ వయా మీదుగా సీతంపేట వెళ్లడానికి నిర్ణయించామన్నారు. ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం



పాలకొండ, ఆగస్టు 8 (వార్త): గోపాలపురం ర్యాంపులో ఇసుక అక్రమ రవాణాపై సమాచారం రావడంతో ఆర్డీవో వీవీ రమణ, పాలకొండ డీఎస్పీ జీవీ కృష్ణరావు వెంటనే స్పందించారు. ర్యాంపు వద్దకు గనులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి చేరుకుని పరిశీలించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట పాలకొండ, వీరఘట్టం, సీతంపేట ఎస్ఐలు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మందస, ఆగస్టు 8 (వార్త): మందస మండలంలో శుక్రవారం విద్యుత్ సంఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ ఐఎస్ఎన్ కృష్ణమూర్తి, ఏఈ ఎల్.యోగి తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మందస, హరిపురం సబ్‌స్టేషన్ల పరిధిలోని ఫీడర్స్‌కు ఆనుకుని ఉన్న చెట్లు, కొమ్మలు తొలగిస్తామన్నారు. దీంతో ఆ సమయంలో అంబుగాం, మఖరజోల, కిల్లోయి, హొన్నాలి ఫీడర్లో గల వ్యవసాయ సర్వీస్‌లకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

## నిరుపేదలకు వితరణ

ఇచ్ఛాపురం, ఆగస్టు 8 (వార్త): ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి బేల్లుపడ కాలనీ 23 వార్డు కౌన్సిలర్ గువ్వడా ప్రదీప్ తండ్రి ఏలియా పుట్టినరోజు సందర్భంగా పేదలకు గురువారం వితరణ జరిపారు. శ్రీకాకుళం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ డీవీఎస్ కుమార్‌తో దివ్యాంగులకు వీల్ చైర్, పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్‌లు ప్రభుదాస్, పాల్, దిలీప్, లక్ష్మీనారాయణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



వీల్‌చైర్, దుస్తులు అందిస్తున్న డీవీఎస్ కుమార్

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం


## తహసీల్దార్‌కు సత్కారం

బూర్జ, ఆగస్టు 8 (వార్త) : బూర్జ నూతన తహసీల్దార్‌గా జె ఈశ్వరమ్మ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం సర్పంచులంతా కలిసి ఆమెను దుశ్శాలువతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.



## • కూటమి నేతల హవా

ఇచ్ఛాపురం, ఆగస్టు 8 (వార్త) : విద్యా కమిటీ ఎన్నికల్లో రాజకీయం కొట్టొచ్చినట్లు కనపడింది. అన్ని చోట్లా కూటమి నాయకులే సత్తా చాటారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 70 చోట్ల ఎన్నికల నిర్వహించగా 27 చోట్ల మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. 41 చోట్ల ఎన్నికలు అనివార్యమయ్యాయి. అయితే అన్నిచోట్లా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. బాలకృష్ణాపురంలో మాత్రం తగినంత కోరం లేకపోవడంతో ఎన్నిక వాయిదా పడింది. ఈ పాఠశాలలో కాశీబుగ్గ డీఎస్పీ పాత్రుని శ్రీనివాసరావు, సోంపేట సీఐ మంగరాజు, రూరల్ ఎస్ఐ నాగిరెడ్డి లక్ష్మణరావు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈదుపురం జిల్లా పరిషత్ కాండ్ర వార్డు పాఠశాలలో ఇద్దరు అభ్యర్థులకు సరి సమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో హెడ్ అండ్ టాస్ వేద్దామని సూచించినప్పటికీ ఇరువురి అభ్యర్థులు అంగీకరించకపోవడంతో అక్కడ ఎన్నికను నిలిపివేశారు. పురుషోత్తం ఏపీ మోడల్ స్కూల్లో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి విద్యా కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో తెలుగుదేశం నాయకుడు గిన్ని వెంకట రమణారెడ్డి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. రత్తకన్న పాఠశాలలో జి.విశ్వనాథరెడ్డి చైర్మన్‌గా ఎన్నికయ్యారు.



రత్తకన్న పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు

# ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతం

- ఎన్నికైన కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సభ్యులు
- చాలాచోట్ల ఏకగ్రీవం
- కొన్నిచోట్ల మాత్రమే నామమాత్రపు పోటీ
- ఫలితాల్లో సత్తా చాటిన అధికార పార్టీ మద్దతుదారులు
- గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులు

నరసన్నపేట, ఆగస్టు 8 (వార్త) : నరసన్నపేట మండలం పోతయ్యవలస ఎంపీపీ పాఠశాలలో గురువారం స్కూల్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. కమిటీ చైర్మన్‌గా వైసీపీ సానుభూతిపరుడు అరవల సురేష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా కుంచి తనూజ ఎన్నికయ్యారు. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు గదిలి మల్లేశ్వరరావు, సర్పంచ్ కనపల శేఖర్ రావు తదితరులు వారిని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

నరసన్నపేట మండలంలో గురువారం జరిగిన స్కూలు కమిటీ ఎన్నికల్లో ఎన్నికైన వారితో ఎంఈవో పేడాడ దాలినాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు.

స్థానిక దేశ వానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమిటీ అధ్య క్షులుగా ఎన్నికైన ఉంగటి జయమ్మ, ఉపాధ్యక్షులుగా చిట్టి బాలకృష్ణతో పాటు కార్యవర్గంతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని ఆయన సూచించారు. మండలంలో 22 పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు.





**పోలాకి :**

పోలాకి మండలం కోడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా చింతాడ గున్నమ్మ, ఉపాధ్యక్షులుగా పొట్నూరు సంధ్యారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మగతపాడు ప్రాథమిక పాఠశాలకు చైర్మన్‌గా చింతాడ కుసుమ ఎన్నికయ్యారని స్థానిక టీడీపీ నాయకులు కరుకోల రమేష్ బాబు తెలిపారు.

### ఈదులవలసలో వాయిదా

ఈదులవలస ఆదర్శ పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు కోరం లేక వాయిదా పడినట్లు ఆదర్శ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీరామ్మూర్తి చెప్పారు. పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు చదువుతున్నారని. అయితే సమావేశానికి కనీసం 50% రావలసి ఉండగా తల్లిదండ్రులు హాజరు కాకపోవడంతో ఎస్ఎంసి ఎన్నికలు వాయిదా వేసినట్లు తెలిపారు.



### చినలంకాంలో ఎన్నిక వాయిదా

**బూర్జ :**

బూర్జ మండలంలోని పాఠశాలల్లో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు కూటమి హవా కొనసాగింది. 63 పాఠశాలలకు 62 పాఠశాలల్లో ఏకగ్రీవంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎన్నికయ్యారు. కొల్లివలస కస్తూర్బా గాంధీ విద్యాలయం, అంబేద్కర్ గురుకుల పాఠశాల ఓవీ పేట మోడల్ స్కూళ్లతో పాటు 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఈ ఎన్నికలు నిర్వహించారు. చినలంకాం గ్రామానికి చెందిన పాఠశాలలో కోరం లేకపోవడంతో ఎన్నికలు జరగలేదు. దీంతో ఆ పాఠశాల ఎస్ఎంసీ ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికైన 62 పాఠశాలలు తెలుగుదేశం పార్టీ చెందిన అభ్యర్థులే చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.దీంతో మండల తెలుగుదేశం, జనసేన భారతీయ జనతాపార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి.

**సారవకోట :**

ధర్మలక్ష్మీపురం, గ్రామ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లుగా యడ్ల లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా సన్యాసిపేట శ్రీదేవి, దాసుపురం చైర్మన్‌గా లోకొండ రమణ, పాతూరు చైర్మన్‌గా కొనింగి హేమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని సారవకోట మండల తెలుగుయువత అధ్యక్షులు దువ్వారి జయరాం ఆయా గ్రామాల టీడీపీ నేతలు ప్రతిపాదించారు. ఈ ఎన్నికల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



**జలుమూరు :**

జలుమూరు మండలంలోని పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని గురువారం అధికారులు తెలిపారు. మండలంలోని 76 పాఠశాలల్లో తరగతుల వారీగా కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. మధ్యాహ్నం పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను సభ్యులు ఎన్నుకున్నారు. కో-ఆప్షన్ సభ్యులను మొదటి సమావేశంలో నియమించి సమావేశం నిర్వహిస్తామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షించారు.




### గెద్దలపాడులో ఎన్నిక వాయిదా

**సంతబొమ్మాళి :**

సంతబొమ్మాళి మండలంలోని 103 పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. గెద్దలపాడు యూపీ పాఠశాలలో ఎన్నిక వాయిదా పడిందని ఎంఈవో చిన్నవాడు తెలిపారు. నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు భాను ప్రకాష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా చైర్మన్‌గా కర్రి గిరిబాబు వైస్ చైర్మన్ గా తిప్పాన ధనం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.చైతన్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా కొండాల భారతి, వైస్ చైర్మన్‌గా బాలక బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బోరుభద్ర హైస్కూల్‌లో ఎన్నికల అధికారి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికలు జరగగా చైర్మన్‌గా గన్నవరపు గోవిందరావు, వైస్ చైర్మన్‌గా కొత్తూరు శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేశునాయుడుపేట పాఠశాలలో చైర్మన్‌గా సీహెచ్ గౌతమి, వైస్ చైర్మన్‌గా టి. శంకరరావు ఎన్నికయ్యారు. జగన్నాథపురం (ఎస్) పాఠశాలలో చైర్మన్‌గా రెయ్యి స్వాతి, వైస్ చైర్మన్‌గా రెయ్యి లక్ష్మి, తోటాడలో చైర్మన్‌గా ఎర్నాగుల సాయిరాజు, వైస్ చైర్మన్‌గా ఎర్నాకుల రజిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వల్లేవలస పాఠశాలకు చైర్మన్‌గా ఇప్పిలి అప్పన్న, వైస్ చైర్మన్‌గా ఎరుసు సుజాత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అనంతరం ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికలు జరిగిన అన్ని పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




**మెళియాపుట్టి :**

మెలియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్‌గా బూరగాన చిన్నబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో గల ప్రాథమిక, జిల్లాపరిషత్ ఉన్నత పాశాలల్లో యాజమాన్య కమిటీలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గురువారం ఎన్నికలు నిర్వహించారు. మెళియాపుట్టి ప్రాథమిక పాఠశాల చైర్మన్‌గా మల్లిపెద్ది శ్రావ్య, చాపర జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్‌గా వాకాడ చంద్రశేఖర్, ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్లు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.





# వయనాడ్ బాధితులకు బైపల్లి విరాళం

**సంతబొమ్మాళి, ఆగస్టు 8 (వార్త):** కేరళ రాష్ట్రంలోని వయ నాడ్‌లో జరిగిన ప్రకృతి విలయా నికి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ విపత్కర పరిస్థి తుల్లో తన వంతు సహాయంగా టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఇన్చార్జి బైపల్లి పర మేశ్వరరావు రూ.లక్ష విరాళాన్ని కేరళ ముఖ్య మంత్రి నిధికి ఫోన్ పే ద్వారా అందించారు. బాధితులకు అం డగా ఉండేందుకు తనవంతు సాయాన్ని అందించినట్టు పరమేశ్వరరావు తెలిపారు.

# 1/70 చట్టం వర్తించేలా చట్టం అమలుచేయండి

## ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు భీమారావు

**పలాస, ఆగస్టు 8 (వార్త):** ఆదివాసీ గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలని అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పలాస మండలం తర్లకోట పంచాయతీలో కొటారింగి, గట్టూరు గ్రామాల్లో ఘనంగా ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడాలన్నారు. కొతారింగ నుండి గొప్పిలి పలాస మెయిన్ రోడ్డు వరకు ఉన్న రహదారిని తక్షణమే మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి గ్రామాలు అయిదవ షెడ్యూల్లో లేనందున 1/70 చట్టం వర్తించనందున ఆదివాసీల భూములు ఆక్ర మణలకు గురవుతున్నాయని తెలిపారు. ఆదివాసీలు ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కోల్పోతున్నారని భీమారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆది వాసి ప్రాంతంలో మౌలిక సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గాల విఫలమయ్యార న్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ స్ఫూర్తితో ఆదివాసి విద్యార్థులు, యువకులు, మహిళలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఆదివాసులు ఐక్యంగా తమ సమస్యలు పరిష్కారానికి సంఘ టితమవ్వాలని సూచించారు. మహోత్తర శ్రీకాకుళం సాయుధ గిరిజన రైతాంగ పోరాటం తర్వాత 1 /70 చట్టం ఐటిడిఏ, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన కార్పొరేషన్‌లో వచ్చాయని అయినప్పటికీ ఆదివాసీలకు అరకొర ఉపయోగం తప్ప అసలు లక్ష్యాలు చేరలేదని ఆయన ఆవేదన చెందారు. కార్యక్రమంలో సవర తేజ, గోపాల్, సాంబ, నీలమ్మ, సుశీల, జయ తదితరులు పాల్గొన్నారు.






## రోడ్లపైనే పశువులు

**సంతబొమ్మాళి, ఆగస్టు 8 (వార్త)::** నౌపడ పంచాయతీలో పశువులు ప్రధాన రహదారులపైన సంచరిస్తూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయి. కొంతమంది పశువులను ఇలా రోడ్డుపై వదిలేయడంతో అవి అక్కడే తిష్ట వేసుకుని ఉంటున్నాయి. నౌపడ బస్టాండ్ నుంచి స్టేట్ బ్యాంకు వరకు, మూడు రోడ్లు, సీతానగరం రోడ్లపైనే నిత్యం రోడ్డులో పదుల సంఖ్యలో పశువులు సంచరిస్తున్నాయి. వాహనదారులు వీటిని తప్పించబోయి ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుపైనే పశువులను వదిలేస్తున్న యజమానులపై పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**పలాస, ఆగస్టు 8(వార్త):** తాళబద్ర, సుమ్మదేవి రైల్వే ట్రాక్‌లో ఓ వ్యక్తిని రైలు ఢీకొనడంతో మృతి చెందాడని జీఆర్పీ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు ఎవరనేది తెలియదన్నారు.

## బెహర మనోవికాస కేంద్రం పరిశీలన

**శ్రీకాకుళం లీగల్, ఆగస్టు 8 (వార్త):** సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు గురువారం కలెక్టరేట్ వద్ద ఉన్న బెహరా మనోవికాస కేంద్రాన్ని సందర్శించారు. విభిన్న ప్రతిభావంతుల వద్దకు వెళ్లి న్యాయ పరమైన సలహాలు, సూచనలు అందజేశారు. విభిన్న ప్రతిభవంతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరాతీశారు. ఆయన వెంట అడ్వకేట్ ఇందిరాప్రసాద్ ఉన్నారు.



### ప్రభుత్వాలు మారుతున్నా.. గిరిజనుల..

# బతుకులు మారడం లేదు

## * ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుడు వాబ యోగి

**మెళియాపుట్టి, ఆగస్టు8 (వార్త):** మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటుతో జిల్లాలోని గిరిపుత్రులకు న్యాయం జరుగుతుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుడు వాబ యోగి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో గల సీతంపేట ఐటీడీఏను జిల్లాల వికేంద్రీ కరణలో భాగంగా పార్వతీపురం మన్యంలో విలీనం చేశారని దీంతో సిక్కోలులో గిరిపుత్రులకు తీవ్ర అన్యా యం జరిగిందన్నారు. నేటికి జిల్లాలోని పలు గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు లేవని వాపోయారు. గతంలో మెళియాపుట్టి లో ఐటీడీఏ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో, సీతంపేట, మెళియాపుట్టితోపాటు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామన్నారు.




గిరిజన ప్రజలను పలు పార్టీలకు చెందిన నాయకులు కేవలం ఓటర్లుగా మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు తప్ప అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్ష హోదాలోని పర్యటనలో మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చాన్నారు. ఆ హామీని నిలబెట్టుకోవాలని వాబ యోగి కోరారు.

# ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు

**మెళియాపుట్టి, ఆగస్టు8 (వార్త):** మండలంలోని అన్ని ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీల నియమాకానికి ఆయా పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు గురు వారం ఎన్నికలు నిర్వహించారు. అధికమొత్తంలో గల పాఠశాలల్లో ఏకగ్రీవంగానే తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ లను ఎన్నుకున్నారు. మెళియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చైర్మన్‌గా బూరగాన చిన్నబాబును, ప్రాథమిక పాఠశాలకు మల్లిపెద్ది శ్రావ్య, చాపరలోని జిల్లా పరిషత్‌కు వాకాడ చంద్రశేఖర్, భావనా పురం పాఠశాలకు సవర కృష్ణారావులు ఎంపికయ్యారు.



### సూదికొండ పాఠశాల

## చైర్‌పర్సన్‌గా తులసీ

**పలాస, ఆగస్టు 8 (వార్త):** పలాస– కాశీబుగ్గ మున్సిపాల్టీ పరిధి, 19వ వార్డులోని సూది కొండ ప్రాథమిక పాఠశాల చైర్‌పర్సన్‌గా పైల తులసి, వైస్ చైర్‌పర్సన్‌గా బలగ శిరీష గురు వారం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఆ వార్డు టీడీపీ ఇన్‌చార్జి సైన వల్లభ, హెచ్‌ఎం మధుసూధనరావు, ఉపాధ్యాయ, సచివాలయ సిబ్బం ది, పుణ్యావతి, శివ, శిమ్మయ్యతో పాటు టీడీపీ, బీజేపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలలో

## కూటమి హవా

**ఆమదాలవలస, ఆగస్టు8 (వార్త):** మండ లంలో జరిగిన ఎస్ఎంసీ ఎన్నిలలో కూటమి హవా కొనసాగించింది. పాత నిమ్మతొర్లువాడ గ్రామంలో కూటమి తరపున జనసేన పార్టీ నుండి స్థానిక జనసేన నాయకులు పొట్నూరు ప్రసాదరావు బల పరిచిన అభ్యర్థి వండాన మమత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన చైర్మన్ వండాన మమత, వైస్ చైర్మన్‌గా వైసీపీ అభ్యర్థి కనుపూరు లక్ష్మణరావు ఎన్నికయ్యారు. వీరు ఇరువురికీ వైసీపీ నేత ఇప్పిలి శ్రీనివాసరావు, జనసేన నాయకులు ప్రసాదరావు, టీడీపీ నేత కొండలరావు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగే%శీ%దుకు ఈ నూతన కమిటీ కృషి



చెయ్యాలని కోరారు. ఈ ఎన్నిక సజావుగా నిర్వహించేందుకు కృషి చేసిన పాఠశాల అధ్యాపకులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కొర్లకోట గ్రా మంలో సర్పంచ్ ప్రతినిధి సనపల ఢిల్లీశ్వరరావు బలపరిచిన ప్రాథమిక పాఠ శాల కు చైర్మన్‌గా బగాది శ్రీధర్, వైస్ చైర్మన్‌గా కొర్లన పుణ్యవతి ఎన్నికయ్యారు. ఉన్నత పాఠశాలకు చైర్మన్‌గా సువ్వారి రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్‌గా గుడిమెట్ల సుబ్రహ్మణ్యం రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు, సనపల అప్పలనాయుడు, పేడాడ గురువు నాయుడు, గోండు రవి తదితరులు పాల్గొన్నారు. అక్కులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీడీపీ తరపున చైర్మన్‌గా లండ సూర్యనారా య ణ, భాజపా తరపున వైస్ చైర్మన్‌గా చింతాడ భాగ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.






జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# సర్పంచ్‌లు పంచాయతీల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**పలాస, ఆగస్టు 8 (వార్త):** సర్పంచులు పంచాయతీలు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సేవలు అందించాలో అవగాహన చేసుకోవాలని పలాస డిఎల్‌పిఓ ఐవీ రమణ అన్నారు. పలాస మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులను పంచాయతీలకే కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. వీధి దీపాలు వెలిగేలా చూడాలని తెలిపారు. ప్రతి పంచాయతీలో చెత్త సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలో ఉండేలా చూడాలన్నారు. వీధుల్లో సీసీ రోడ్లు కాలువలు నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మెట్ట వైకుంఠ రావు, సద్గుణ బాబు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## శాంతి భద్రత పరిరక్షణకు చర్యలు: సీఐ

**హిరమండలం, ఆగస్టు 8 (వార్త):** శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ అన్నారు. గురువారం హిరమండలం పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వాహనదారులు నడుచుకోవాలని, ప్రమాదాలు జరగకుండా విస్తృతంగా తనిఖీలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పదన్నారు. ఆయన వెంట ఎస్ఐ జి.నారాయణ స్వామి ఉన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**హిరమండలం, ఆగస్టు8 (వార్త):** హిరమండలం సబ్ స్టేషన్ 33/11 కేవి పరిధి తులగాం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టెక్కలి డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకరరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సంబందిత పీడర్ పరిధిలో చెట్లు కొమ్మలు తొలగింపు కార్యక్రమం, నిర్వహణ చేపట్టడం జరుగుతుందన్నారు. దీని వలన గొట్ట, తుంగతంపర, చొర్లంగి,కల్లట, భగరధీపురం, ఎంఎల్‌పురం, అక్కరాపల్లి, పింద్రువాడ, కిట్టాలపాడు, రెల్లివలస తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. వినియోగదారులు గమనించాలని, విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు

## కోరం లేక మూడు కేంద్రాల్లో ఎన్నికల వాయిదా

**హిరమండలం, ఆగస్టు8 (వార్త):** పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు మండలంలో పలు చోట్ల ఏకగ్రీవంగా కాగా, మరి కొన్ని చోట్ల ప్రత్యక్షంగా ఎన్నుకున్నారు. గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో 59 ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించారు.మండలంలో ఏకగ్రీవంగా 49 పాఠశాలల్లో కమిటీ ఎంపిక కాగా,7 పాఠశాలల్లో ప్రత్యక్షంగా ఎన్నుకున్నారు.హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు చిన్నకొల్లివలస పునరావాస కాలనీ,గొట్ట ఎంపియుపి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల హాజరు కాకపోవటంతోకమిటీ ఎంపికకు కోరం లేక ఎన్నిక వాయిదా పడింది.వాయిదా పడిన పాఠశాలల్లో ఎన్నికలను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తామని ఎంఈఓ కె.రాంబాబు తెలిపారు.కాగా హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,గొట్ట ఎంపియుపి పాఠశాలలో కమిటీ ఎంపిక గందర గోళ పరిస్థితులు నెలకుంటాయన్న నేపథ్యంలో ఎస్.ఐ జి.నారాయణ స్వామి సంబంధిత పాఠశాలకు చేరుకుని సభ్యులు వివాదాలు లేకుండా పర్యవేక్షించారు. కేజిబివి పాఠశాలకు తట్ల అనూష, చిన్నకోరాడ ఎంపిపి పాఠశాలలో గవర మహలక్ష్మిలు ఏకగ్రీవంగా ఎంపిక కాగా కల్లట ఎంపియుపి పాఠశాలలో సాసుపల్లి శంకరరావు రెండో సారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

**హిరమండలం, ఆగస్టు 8 (వార్త):**గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ డిడి.స్వరూపా రాణి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యా లయ సమావేశ మందిరంలో సర్పంచ్‌లకు,పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని,చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### సానివాడ సచివాలయం

## ఎందుకు వినియోగించరు

### అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే గొండు

**శ్రీకాకుళం రూరల్, ఆగస్టు 8 (వార్త):** శ్రీకాకుళం రూరల్ మండలంలోని సానివాడలో గ్రామ సచివాలయాన్ని ఎందుకు వినియోగంలోకి తీసుకురావడం లేదని మండల ఇంజినీర్ వై.ప్రదీప్‌ను ఎమ్మెల్యే గొండు శంకర్ నిలదీశారు. ఎన్నికల ముందు సచివాలయాన్ని ప్రారంభించినా ఎందుకు తాళాలు తీయరని ప్రశ్నించారు. సచివాలయాన్ని వినియోగంలోకి తీసుకురాకుంటే కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తానని హెచ్చరించారు. శ్రీకాకుళం మండలం పరిషత్తు కార్యాలయంలో గురువారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరు కావడానికి ఆయన రాగా ఈ ఘటన చోటుచేసుకుంది. భైరి గ్రామంలో ట్యాంకు నిర్మించి సుమారుగా పదేళ్లు గడిచినా వినియోగంలోకి తీసుకురాలేదన్నారు. తక్షణం దీనిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని ఆదేశించారు. ట్యాంక్‌కు సంబంధించి సమగ్ర నివేదిక అందజేయాలన్నారు.






# శ్రీనివాసరావు అభినందనీయుడు

* ఎమ్మెల్యే కూన రవికుమార్
* కంప్యూటర్ గది ప్రారంభం
* కళాశాల పూర్వ విద్యార్థి కంప్యూటర్ల వితరణ

**ఆమదాలవలస, ఆగస్టు8 (వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి ప్రైవేట్ ఆడిటర్ బుడుమూరు శ్రీనివాసరావు సేవలు అభినందనీయ మని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మూడు లక్షల రూపాయలు విలువ చేసే ఐదు కంప్యూటర్లను శ్రీనివాసరావు కళాశాలకు అందజేశారు. గురువారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిని ఎమ్మెల్యే రవికుమార్ ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనివాసరావు ఓ పక్క ఆధ్యాత్మిక కార్య క్రమాలు మరోపక్క సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీ యమ న్నారు. 2014లో తాను ఎమ్మెల్యేగా ఉండగా డిగ్రీ కళాశాల అదనపు గదులు నిర్మా ణానికి కృషి చేశానని, అలాగే సైన్స్ గ్రూపులు మంజూరుకు ప్రతిపాదన పంపించా మని కార్యరూపం దాల్చిన సమయానికి ప్రభుత్వం మారిందన్నారు. కళాశాలలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదువుకున్న విద్యార్థులు 68 శాతం మంది కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఎంపిక అవుతున్నట్టు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమదాలవలసలో ప్రభుత్వ ఐటిఐ మంజూరు అయిందని, ప్రభుత్వ ఇంజ నీరింగ్ కళాశాల మంజూరు కూడా కృషి చేస్తున్నట్టు చెప్పారు. తొగరాం గ్రామంలో ఏర్పాటుచేసిన అగ్రికల్చరల్ పొలిటెన్నికల్ కళాశాలను ఆమదాలవలస వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఐదు ఎకరాల స్థలం కేటాయించి అక్కడ నిర్వహిస్తామని చెప్పారు. తొగరాంలో ఇసుక దిబ్బలపై వ్యవసాయ చదువులా అంటూ ఎద్దేవా చేశారు.. షుగర్ ఫ్యాక్టరీని పడగొట్టి సాంకేతికతను, ప్రతిభ అందించే ప్రత్యామ్నాయ సెంటర్లు ఏర్పాటుచేసి యువతకు నైపుణ్య శిక్షణ అందించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. ఎస్.ఎస్.స్వామి, కంప్యూటర్ల దాత బుడుమూరు శ్రీనివాసరావు, వెంకటేశ్వర ఐటిఐ కరస్పాండెంట్ కూన భానుజీరావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, నూకరాజు, తమ్మినేని చంద్రశేఖర్, సనపల డిల్లేశ్వరరావు, జలుమూరు వెంకటేశ్వరరావు, సనపల రాజా, విజయలక్ష్మి, తమ్మినేని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిపై.. జెండా ఎగరాలి

* బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు

**పోలాకి, ఆగస్టు 8 (వార్త):** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం పోలాకిలో మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. అలాగే జాతీయ జెండాతో బైక్ ర్యాలీ నిర్వహించాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూడాలని సూచించారు. అమ్మ కోసం మొక్క కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారావు, మండల కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ కో కన్వీనర్ కె.రామారావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీపాన కృష్ణమూర్తి. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిల్లి లక్ష్మణరావు, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ యవ్వారి అప్పన్న, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చింతాడ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.





### పీహెచ్‌సీల్లో

## ప్రసవాలు పెంచాలి

### ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ కుమార్ రెడ్డి

**హిరమండలం, ఆగస్టు 8 (వార్త):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధికంగా ప్రసవాలు జరిగేటట్లు చూడాలని సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు.గురువారం మండలంలో చొర్లంగి పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ చేసారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిహెచ్‌సి ఆవరణ పరిధిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందజేయాలని ఆయన సూచించారు. వర్షాకాలం సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్యశిబిరాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అలాగే పిహెచ్‌సిలో మందుల కొరత లేకుండా మందులను అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందజేయాలని వైద్యాధికారి యశ్వంత్ కుమార్‌కు ఆదేశించారు.ఈయనతో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

### 10న తిరుమల తిరుపతి

## రధాయాత్ర

**హిరమండలం, ఆగస్టు 8 (వార్త):** హిరమండలం మేజర్ పంచాయతీ పరిధిలో ఈ నెల 10న మండల కేంద్రం నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం రధాయాత్ర నిర్వహించనున్నట్లు సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ దొడ్ల చెంచులక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ హిరమండలం మండల కేంద్రంలో మైత్రీ కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం దగ్గర నుంచి రధయాత్ర సాయింత్రం 4 గంటల నుంచి ప్రారంభం అవుతుందన్నారు.